## *అటెండన్సు (హాజరు) మరియు క్రెడిట్స్* :

ఇంజనీరింగు విద్యలో అటెండన్స్ ప్రాముఖ్యతను బాగా తెలుసుకోవాలి. 75 శాతం కన్నా తక్కువ హజరు ఉంటే విద్యార్థులు పరీక్షలు రాయడానికి అనర్హులు. ప్రతీసంవత్సరం అటెండన్స్ సరిపోక వందలమంది విద్యార్థులు పై తరగతిలో ప్రవేశించ లేక పోతున్నారు. అలాగే అటెండన్స్ తక్కువగా ఉన్న విద్యార్థులకు సబ్జక్టును క్లాసులో సరిపడినంతగా వినకపోవడంవలన మార్కులు సైతం తక్కువగా రావడం, కొన్ని సందర్భాల్లో ఫెయిల్ అవడం జరుగుతోంది. అందువలన అటెండన్స్ విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించవలసినది. ప్రతీ రోజూ విద్యార్థి అటెండన్స్‌ను ఇంటర్‌నెట్‌లో జెఎన్‌టియుకాకినాడ (jntukakinada.edu.in) వెబ్ సైట్ లో చూచుకొనవచ్చును. 65 % - 75 % మధ్యలో అటెండన్స్ ఉంటే కొంత రుసుము కట్టించుకుని పరీక్షకు పంపే అవకాశం ఉన్నా ఇది సరైన పద్ధతి కాదు అని మీరు గ్రహించవలెను. అటెండన్స్ 75 % ఉంటే బి.టెక్. మొదటి సంవత్సరంలో అన్ని పరీక్షలలో ఫెయిల్ అయినప్పటికీ రెండవ సంవత్సరంలో ప్రవేశానికి అర్హులే. జె.ఎన్.టి.యు.కె. అనుబంధ కాలేజీలన్నింటిల్లోనూ, మార్పు చేర్పులకు వీలులేని పద్ధతిలో హజరు గుర్తించబడును. అటెండన్స్ క్యుములేటేవ్‌గా ఇవ్వబడుతుంది. అనగా, ప్రతీరోజూ అటెండన్స్ రిజిష్టరులో ఆ రోజు వరకు విద్యార్థి హజరయిన మొత్తం క్లాసుల సంఖ్యను పేర్కొనడం జరుగుతుంది. విద్యార్థి గైర్హాజరు అయితే అటెండన్స్ గుర్తుపెడతారు. దీనివలన ఆఖరులో విద్యార్థికి 1 లేదా 2 శాతం అటెండన్స్ తగ్గినా ఎవ్వరూ ఏవిధంగానూ సహయపడలేరు. ఎందుకంటే ఒక్కచోట చిన్న సవరణ చేసినా మొత్తం పుస్తకంనిండా మార్పులు చేయవలసివస్తుంది. పైగా ప్రతీ రోజూ అటెండన్స్ యూనివర్సీటీలో నమోదు చేయబడుతుంది. 65 % - 75 % మధ్యలో అటెండన్స్ వస్తే విద్యార్థి నిర్ణీత సమయంలో కాండొనేషన్ (ఫైను) రుసుం చెల్లించి మరియు (లేదా) డాక్టరు సర్టిఫికేట్ జతపరిస్తే అతనికి పరీక్షలు వ్రాయడానికి అనుమతి ఇవ్వచ్చు. మా గణాంకాలు చెప్పేదేంటంటే తరగతులకు హజరు కాని విద్యార్థులు ఇంజనీరింగు విద్యను సకాలంలో పూర్తి చేయలేకపోతున్నారు లేదా సరిగ్గా రాణించలేకపోతున్నారు. బి.టెక్. మొదటి సంవత్సరం మొదలుకొని ఆఖరి సంవత్సరంలోని ఆఖరి సెమిస్టరు వరకు పైన పేర్కొనిన హజరు నిర్ధేశిత విధానం వర్తిస్తుంది. వీటిన్నింటి దృష్ట్యా విద్యార్థి కనీసం 75 %, సాధ్యపడిన యడల 100 శాతం అటెండన్స్ తెచ్చుకునే దిశగా ప్రయత్నించడం బహుముఖంగా శ్రేయస్కరం, శ్రేష్టం.JNTUH D3/4797/2007 dtd.12-11-2007 ప్రకారం యు.జి.సి నిబంధలను అనుసరించి, విద్యార్థి రాష్ట్ర, అంతరయూనివర్సిటీ అంతర కాలేజీ, జాతీయ లేదా అంతర్జాతీయస్థాయి ఆటలు పోటీల్లో పాల్గొనిన యడల అతనికి ప్రయాణపుదినాలను కూడా పరిగణలోనికి తీసుకుని 30 నుంచి 45 రోజులవరకు అటెండన్స్ ఇవ్వబడును. అయితే, ఒకే విద్యాసంవత్సరంలో 30 నుండి 45 రోజుల కన్నా విద్యార్థి పైన పేర్కొనిన వాటి మూలంగా కాలేజీకి గైర్హాజరు కారాదు.